# Andhra Pradesh Brahmin Welfare Corporation

**(A Government of Andhra Pradesh Undertaking)**

**"CHANAKYA SCHEME" FOR MICRO ENTREPRENEURSHIP TRANSOPORT OPERATOR (CS-METO) FOR THE FINANCIAL YEAR 2022-2023**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆధ్వర్యంలోని ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ (ABC) 2022-23 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ లోని బ్రాహ్మణ సామజిక వర్గంలో డ్రైవింగ్ వృత్తి లో పనిచేస్తున్న బ్రాహ్మణ యువతను స్వయం ఉపాధిలో భాగంగా ప్రోత్సాహించడానికై "ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్" సౌజన్యంతో "**చాణక్య లఘు పారిశ్రామిక వేత్తల పథకం**" – రవాణ ఆపరేటర్ (CS-METO) ను ప్రవేశ పెడుతున్నది.

**ఆశయం**

నిరుద్యోగ బ్రాహ్మణ యువత స్వయం ఉపాధి నిమిత్తం టాక్సీ క్యాబ్ వాహన కొనుగోలుపై సబ్సిడీతో కూడిన ఋణం "**ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్**" ద్వారా అందించటం.

**పరిధి**

రవాణ ఆపరేటర్ గా పనిచేయదలచి, ఆర్థికంగా వెనుకబడిన నిరుద్యోగ బ్రాహ్మణ యువతకు టాక్సీ వాహన కొనుగోలుపై దిగువ వివరించిన విధంగా ఆంధ్రప్రదేశ్ కు చెందిన ఔత్సాహిక బ్రాహ్మణు లకు ఈ పథకం వర్తిస్తుంది.

| నం. | వివరాలు | టాక్సీ పెట్రోల్ ( స్విఫ్ట్ డిజైర్ టూర్ ) రూ . | డిజైర్ టూర్ S(O) BS VI CNG / పెట్రోల్ రూ. |
|---|---|---|---|
| 1 | సుమారు వాహన ధర | రూ . 7,25,000/- | రూ . 8,25,000/- |
| 2 | కార్పొరేషన్ సబ్సిడి (వాహన ధరలో 25 శాతం ) | రూ . 2,00,000/- కు మించకుండా | రూ . 2,00,000/- కు మించకుండా |
| 3 | లబ్దిదారు సహకారం (వాహన ధరలో 10 శాతానికి తగ్గకుండా) | రూ . 72,500/- | రూ .82,500/- |
| 4 | ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ నుంచి ఋణం (సొసైటీ గైడ్ లైన్స్ ప్రకారం తిరిగి చెల్లించే మొత్తం). | రూ . 6,25,000/- ఋణం గా మంజూరు అయి, అసలు రూ.4,25,000/- + వడ్డీ సొసైటీ కి తిరిగి చెల్లించిన తర్వాత , సబ్సిడీ మొత్తం సొసైటీ ద్వారా విడుదల చేయబడుతుంది. | రూ . 7,42,500/- ఋణం గా మంజూరు అయి, అసలు రూ. 5,42,000/- + వడ్డీ సొసైటీ కి తిరిగి చెల్లింపుపై, సబ్సిడీ మొత్తం సొసైటీ ద్వార విడుదల చేయబడుతుంది. |

** రాష్ట్రం లోని 26 జిల్లాలకు సంబంధించి సుమారు 100 వాహనాలు కొనుగోలుకు కార్పొరేషన్ – సొసైటీ సంయుక్తం గా కృషి చేస్తాయి.

** దరఖాస్తుల నమోదు అనుసరించి, మంజూరు చేసే వాహన సంఖ్యలో మార్పు చేర్పులు ఉండవచ్చును.

**<u>అర్హతలు</u>**

- దరఖాస్తుదారుడు బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందినవాడై వుండాలి.
- దరఖాస్తుదారుడు ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ సభ్యుడై వుండాలి.
- దరఖాస్తుదారుని వయసు 01.04.2022 నాటికి 21 నుండి 50 సంవత్సరాలలోపు వుండాలి.
- కనీస విద్యార్హత 10 వ తరగతి పాస్ అయి వుండాలి.
- దరఖాస్తుదారు మరియు అతని కుటుంబ వార్షిక ఆదాయం రూ.1 లక్ష పరిమితిని మించరాదు.
- దరఖాస్తుదారుని పేరు మీద ఏవిధమైన వాహనము (3 / 4 wheeler vehicle) రిజిష్టర్ అయి వుండరాదు.
- దరఖాస్తు చేసే సమయానికి దరఖాస్తుదారునకు పర్మనెంట్ డ్రైవింగ్ లైసెన్స్, వాలిడ్ బాడ్జ్ నంబర్, లేదా డ్రైవర్ గా పని చేస్తున్నట్టు గా ఐడెంటిటీ ప్రూఫ్ వుండాలి.
- చాణక్య పథకం క్రింద కార్పొరేషన్ నుంచి ఏదైనా ఆర్థిక సహాయాన్ని (రాయితీ) వినియోగించుకున్న లబ్దిదారులు, ప్రభుత్వం నుండి ఇదే తరహా ఏదేనీ పథకంలో లబ్ది పొందివున్ననూ ప్రస్తుత పథకంలో అర్హులు కారు.
- రేషన్ కార్డులో పేర్కొనబడిన మొత్తం కుటుంబానికి ఒక్కసారి మాత్రమే రాయితీ (సబ్సిడీ) మంజూరు చేయబడుతుంది.

**<u>దరఖాస్తు ప్రక్రియ</u>**

- ఈ పథకం క్రింద ఆన్ లైన్ లో 1st జూన్ నుంచి 15th జూన్ 2022 లోపు దరఖాస్తు చేసుకోవచ్చును.
- అర్హులైన అభ్యర్థులు నిర్ణీతనమూనాలో తమ దరఖాస్తును ఆన్ లైన్ లో పూరించి సమర్పించాలి (www.andhrabrahmin.ap.gov.in).
- దరఖాస్తుదారులు ఈ క్రింది డాక్యుమెంట్ల స్కాన్ చేసిన ప్రతులను (ఒక్కొక్కటి గరిష్ఠంగా 250 kb సైజులో pdf ఫార్మాట్ లో) అప్ లోడ్ చేయాలి.
    - దరఖాస్తుదారుని ఆధార్ కార్డు.
    - అర్హత గల అధికారి జారీ చేసిన కుల ధృవీకరణ పత్రం మరియు ఆదాయ ధృవీకరణ పత్రం లేదా దరఖాస్తుదారుని పేరుమీద మీ-సేవ జారీ చేసిన సమీకృత ధృవపత్రం (కులం / ఆదాయం / నివాసం / పుట్టిన తేదీ) ఒకే pdf ఫైలులో.

- ○ దరఖాస్తుదారుని అత్యున్నత విద్యార్హత ధృవపత్రం (పుట్టిన తేదీ తో).
- ○ అర్హత గల అధికారి జారీ చేసిన పర్మనెంట్ డ్రైవింగ్ లైసెన్స్, బాడ్జ్, ఐడెంటిటీ ప్రూఫ్, పాన్ కార్డు (ఉన్నట్లయితే) ఒకే pdf ఫైలులో.
- ○ పాస్ పోర్టు సైజు ఫొటోగ్రాఫ్ ( jpeg ఫార్మాట్ లో).

**ఎంపిక విధానం**

- ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సంస్థ ఆన్ లైన్ అప్లికేషన్లను అర్హత కలిగిన బ్రాహ్మణుల నుండి ఆహ్వానిస్తుంది.
- ABC సంస్థ ఎంపికైన దరఖాస్తుదారుల వివరాలను ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీకి పంపిస్తుంది.
- వాహనాలు తక్కువ బిడ్ చేసిన సంస్థల నుండి "ఈ-ప్రొక్యూర్ మెంట్" క్రింద కొనుగోలు చేయటం జరుగుతుంది.
- కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ తనిఖీ నిర్వహించి క్షేత్రస్థాయి నివేదికను ABC సంస్థకు పంపుతుంది.
- కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ నుంచి అందిన వివరాల ఆధారంగా రాష్ట్రస్థాయి ఎంపిక కమిటీ (SLSC) దరఖాస్తులను పరిశీలించి దరఖాస్తుదారులను ఎంపిక చేసి బ్రాహ్మణ కార్పొరేషన్ ప్రొసీడింగ్స్ ను జారీ చేస్తుంది.
- వాటి ఆధారంగా కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ ఋణం మంజూరు చేసి, లబ్దిదారుల నుంచి మార్జిన్ సొమ్మును వసూలు చేస్తుంది.
- ABC సంస్థ లబ్దిదారుని బ్యాక్ ఎండ్ రాయితీని ఆయా లబ్దిదారులు "ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ" నిరే త ఋణం చెల్లించిన తర్వాత మంజూరు చేయబడును.
- లబ్దిదారు ఋణంమొత్తం వడ్డీతో సహా (సబ్సిడీ మొత్తం మినహా) చెల్లించిన తర్వాత, కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ నుంచి క్లియరెన్స్ సర్టిఫికేట్ అందగానే, సబ్సిడీ మొత్తాన్ని సొసైటీ కి ABC సంస్థ విడుదల చేస్తుంది.
- సబ్సిడీ మొతాన్ని డివిడెండ్ / మూలధనం పై వడ్డీ ద్వారా సొసైటీ కి చెల్లించడం జరుగుతుంది.
- ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ నూతన వాహనాలను వాహన సంస్థ మొత్తం అమౌంట్ చెల్లించి లబ్దిదారుల పేరుపై కొనుగోలు చేయడం జరుగుతుంది.
- ABC సంస్థ అనుసంధానంతో కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ ఎంపికైన లబ్దిదారులకు వాహనాలు అందించటం జరుగుతుంది.

* * *